మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 52 గురువారం 24 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందించాలి



3లో..

## తెదేపా కార్యాలయానికి స్థలం కేటాయించండి





- కేంద్ర మంత్రి ఖట్టర్ కి ఎం.పి.ల వినతి

(మన గళం న్యూస్ నెట్ వర్క్) : కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను పలువురు ఎం.పి.లు కలిశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఆయన పేషీలో ఆయనను వారు కలిసి, సమస్యను ప్రస్తావించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎం.పి.బైరెడ్డి శబరి తన సహచర ఎం.పి.లతో మాట్లాడుతూ ఢిల్లీలో తెదేపా కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు.

## భాజపా బలోపేతమే లక్ష్యంగా

# పర్యటనలు

-పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి

(మన గళం,కర్నూలు) :

భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన అధ్యక్షుడు మాధవ్ జిల్లాల పర్యటనలు చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక మౌర్యా ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా రాయలసీమ ప్రాంతమైన కడప జిల్లా నుంచి ఈ పర్యటనలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లాల పర్యటన వల్ల తమ పార్టీ అధ్యక్షుడు మాధవ్ ఆధ్వర్యంలో బలోపేతం



2లో..

# దుబాయ్‌ను చూస్తుంటే అసూయ వేస్తోంది



- దుబాయ్ అభివృద్ధిని తాను చూశాను వారు ఇంటర్నెట్ సిటీ పెడితే..
- నేను హైటెక్ సిటీ కట్టాను
- విజయవాడ ఇన్వెస్టోపియా గ్లోబల్ సమ్మిట్‌లో చంద్రబాబు నాయుడు



మన గళం, విజయవాడ : దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 50 డిగ్రీల టెంపరేచర్ ఉన్నప్పటికీ ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని తెలిపారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. దుబాయ్ అభివృద్ధిని తాను చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీ పెడితే.. తాను హైటెక్ సిటీ కట్టానని చంద్రబాబు గుర్తుచేశారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. విభిన్నంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని తెలిపారు. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డామని.. ఆ సమయంలో యూఏఈ ఇన్వెస్టోపియాను తీసుకొచ్చారని తెలిపారు. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. 1.1 కోట్ల మంది యూఏఈ జనాభాలో 40 శాతం మంది భారతీయులే ఉన్నారని తెలిపారు. వారి ద్వారా కూడా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, మన వాళ్లకు అవకాశాలను వస్తున్నాయని అన్నారు.

2లో..

## కేంద్ర మంత్రి గడ్కరితో ఎం.పి.బైరెడ్డి శబరి భేటీ



(మన గళం న్యూస్ నెట్ వర్క్) : కేంద్ర మంత్రి నితిన్ గడ్గరితో నంద్యాల ఎం.పి.బైరెడ్డి శబరి భేటీ అయ్యారు. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో గడ్గరిని కలిసిన ఎం.పి.బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రహదారి, మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి సంబంధించి, కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్గరితో చర్చించారు. గారిని కలిసాను. సమావేశంలో మిడియన్ ఓపెనింగ్ ఏర్పాట్లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం,తదితర అంశాలపై చర్చించారు. మంత్రి గడ్గరి ఆ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించి, త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




## ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్

- ఎఫ్ఎస్ఓ జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం
- ఈ నెల 28 నుంచి ఆగస్టు 17 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న వంద పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్ఓ) ఉద్యోగాలను భర్తీ చేయడానికి కూటమి ప్రభుత్వం తాజాగా నియా మక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 28 నుంచి ఆగస్టు 17వ తేదీ వరకూ ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించి, సెప్టెంబర్ లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థులకు శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, విజయనగరం, విశాఖ పట్నం, అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూల్ జిల్లాల్లోని డివిజన్లలో పోస్టింగ్ చేయనున్నట్లు తెలిపింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 30 ఏళ్లుగా నిర్ణయించింది.

# మా దేశంలో పర్యటించండి

- నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్
- విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ సదస్సు
- హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్, యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్
- యూఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటామన్న లోకేశ్



మన గళం, విజయవాడ : డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఎఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఎఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే

2లో..




## తండ్రీకొడుకులు దారుణ హత్య..

మన గళం, బాపట్ల : ఉమ్మడి ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం పాత మాగులూరు శివారులో తండ్రీ కొడుకు దారుణ హత్యకు గురైన ఘటనలో ప్రధాని నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని విచారిస్తున్నారు. అయితే ఆర్థిక లావాదేవీల్లో విబేధాల కారణంగానే వీరిద్దరిని ప్రత్యర్థులు హత్య చేశారని పోలీసులు వివరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కోర్టు వద్ద తండ్రి

2లో..




# దుబాయ్‌ను చూస్తుంటే అసూయ వేస్తోంది

వ్యాపారపరంగా భారతదేశాన్ని ఎవరూ విస్మరించలేరని ఆయన అన్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయని పేర్కొన్నారు. వికసిత్ భారత్ ద్వారా 2047 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నామని.. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదని అన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

# తండ్రీకొడుకులు దారుణ హత్య..

కొడుకులు వీరాస్వామి రెడ్డి, ప్రశాత్ రెడ్డిని బుధవారం కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి.. కారులో తరలించారు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న స్థానికులు చూసి.. ఆ కారును బైక్‌పై వెంబడించారు. అంతేకాకుండా.. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఇక ఈ తండ్రీ కొడుకులను సంతమాగులూరు మండలం పాత మాగులూరు వద్దనున్న రియల్ ఎస్టేట్ వెంచర్‌లోకి తీసుకు వెళ్లి.. వారి గొంతు కోసం హత్య చేశారు. ఇంతలో బైక్‌పై వచ్చిన స్థానికులతోపాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ క్రమంలో వారంతా కలిసి.. ఈ కేసులో ప్రధాన నిందితుడు అనిల్ కుమార్ రెడ్డిని పట్టుకున్నారు. మరోవైపు గొంతు కోయడంతో ఆ తండ్రీకొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వారి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బాధిత కుటుంబికులు.. ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. ఇక ఈ ఘటనలో నిందితులు ఉపయోగించిన స్కార్పియో కారు టీజీ 08కె.. 2345ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య వెనుక ఎవరెవరూ ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును

# అడ్డుకొంటున్న కేంద్రం



మన గళం, న్యూఢిల్లీ : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు. గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

# భాజపా బలోపేతమే లక్ష్యంగా పర్యటనలు

కానుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేన, తెదేపాలకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా చాలా సభల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం సహకారం అందిస్తుందని చెప్పారని ఆయన గుర్తు చేశారు. టీటీడీలో పనిచేసే కొంతమంది హిందూ ధర్మాన్ని వ్యతిరేకించే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించేందుకు నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఇతర అన్యమతస్తులు వారంతట వారే స్వచ్ఛందంగా వైదలగాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏపీ జలాల విషయంలో లేని వివాదాలను సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించిన తెలంగాణ సముద్రంలోకివెళ్లే జలాలను వాడుకుంటామంటే వివాదం సృష్టిస్తోందన్నారు. ఇది దుర్మార్గమైన చర్యన్నారు. రాయలసీమ రైతులు శ్రీశైలం కోసం భూములు త్యాగం చేస్తే చుక్క నీరు వాడుకోలేని పరిస్థితి నెలకొనడం శోచనీయమన్నారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు కప్పి పుచ్చుకునేందుకు సెంటిమెంట్ రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. రాయాలసీమ పెండింగ్ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టులపై తెలంగాణ లేఖ రాయడం దారుణమన్నారు. ఏపీ కూడా లేఖ రాస్తే తెలంగాణ లో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదన్నారు. తెలంగాణలో ప్రాజెక్ట్ లన్నీ అక్రమ ప్రాజెక్టులే అయినా కూడా తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని తమ పార్టీ కోరుకుంటుందన్నారు. అయితే..నిధులు లేక తెలంగాణ ప్రాజెక్టులు నిలిచి పోవాలని వాళ్లే కోరుకుంటున్నారన్నారు. ఆంధ్ర ప్రజల నోట్లో మట్టి కొట్టడానికి తెలంగాణ లేఖ రాసిందని ఆయన దుయ్యబట్టారు.

# మా దేశంలో పర్యటించండి

రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఎఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు.

ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను



సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఎఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఎఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఎఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు.

# 'హరిహర వీరమల్లు' సూపర్ డూపర్ హిట్ అవ్వాలి

**– పవన్ కల్యాణ్ హీరోగా హరిహర వీరమల్లు – సినిమాపై వైసీపీ నేత అంబటి ఇంట్రెస్టింగ్ ట్వీట్**

మన గళం, అమరావతి : పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వస్తున్న తాజా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ సినిమా రేపు (గురువారం) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక, చాలా రోజులుగా తమ అభిమాన హీరో తెరపై కనిపించకపోవడంతో పవన్ ఫ్యాన్స్ ఈ చిత్రం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. నేడు కొన్నిచోట్ల ప్రీమియర్ షోలు పడనున్నాయి. దీంతో అప్పుడే థియేటర్ల వద్ద అభిమానుల హంగామా మొదలైంది. ఇదిలాఉంటే.. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఈ మూవీపై చేసిన ట్వీట్ ఇప్పుడు



సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నిత్యం అవాకులు చెవాకులు పేల్చే ఆయన హరిహర వీరమల్లు సూపర్ డూపర్ హిట్ అవ్వాలని కోరుకున్నారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అంబటి ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "పవన్ కల్యాణ్ గారి 'హరిహర వీరమల్లు' సూపర్ డూపర్ హిట్టై, కనక వర్షం కురవాలని కోరుకుంటున్నాను!" అని ఆయన ట్వీట్ చేశారు. అయితే, ఒకవైపు వైసీపీ పార్టీ వారు పవన్ తన సొంత సినిమా కోసం టికెట్ ధరలు భారీగా పెంచేశారని కామెంట్స్ చేస్తున్న సమయంలో అంబటి రాంబాబు పోస్టు ఇప్పుడు అటు సినీ ఇటు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

# పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం...


మన గళం, అమరావతి : ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

**– ఎన్నారైలు, తెనాలి వాసుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

**– 2047 విజన్... 2029 నాటికి 50 లక్షల కుటుంబాలకు మద్దతు**

కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన



వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**– తెనాలి నియోజకవర్గంలో పీ4 అమలు**

తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు.

త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం

- అన్ని ఉద్యానవనాల స్థలాల్లో మొక్కలు నాటాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం





మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరంలో పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యమివ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్ద మార్కెట్, పాతనగరం, సి.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో పలు పార్కులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో నగర పరిధిలో దాదాపు ముప్పై వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోజువారి ప్రణాళికతో ఈ ఏడాది ఆఖరుకు మొక్కలు నాటడం పూర్తి చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, పార్కు, ప్రభుత్వ, స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని, ప్రజలు సైతం తమ వంతు సహకారంగా మొక్కల సంరక్షణకు సహకరించాలని కమిషనర్ కోరారు. కాగా అంతకన్నా ముందు కమిషనర్.. పాత బస్టాండ్ అన్న క్యాంటీన్‌ను, సీతరామ్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అదేవిధంగా కొండారెడ్డి వద్దనున్న పార్కును పరిశీలించారు. లైటింగ్, వాటర్ ఫౌంటెన్‌ల మరమ్మత్తులు చేపట్టాలని, నైట్ వాచ్మెన్‌ను పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ట్రైనీ ఏఈ స్వాతి, కాంట్రాక్టర్ లక్ష్మి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





మన గళం,కర్నూలు రూరల్ : వసతిగృహాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు లో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు.. పిల్లలు పడుకోవడానికి అదనంగా రెండు గదులు ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్స్ తయారుచేసి పంపించాలని సిద్ధం చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి ని ఆదేశించారు..అలాగే కళాశాలలో కొన్ని గదుల్లో పైకప్పు పాడయినందువల్ల వాటితో పాటు, అవసరమైన ఇతర మరమ్మతులకు ఎస్టిమేట్స్ పంపించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ ను ఆదేశించారు..వీటిని మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. టాయిలెట్ లను పరిశీలిస్తూ, మరింత మెరుగ్గా టాయిలెట్లను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు.. ఆర్ఓ మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేయించాలని కో ఆర్డినేటర్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ ఆర్వో ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు గణితం లెక్చరర్ బోధిస్తున్న తరగతి గదిలో విద్యార్థులతో పాటు కలెక్టర్ వెనుక కూర్చుని గణితం పాఠాన్ని విన్నారు...ఈ సందర్భంగా విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు..అలాగే మెనూ ప్రకారం రుచికరమైన మంచి భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జి ఉమామహేశ్వరప్ప, ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎఫ్ ఎక్స్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి



మన గళం,కర్నూలు సిటి : ప్రభుత్వ పాఠశాలల లో సమస్యలను పరిష్కరించాలని మౌలిక వసంతం కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ లు డిమాండ్ చేశారు స్కూల్ పర్యటనలలో భాగంగా బుధవారం నాడు ఎం రాజశేఖర్,ఎస్ ఎం డి షరీఫ్, నగర నాయకులు డీ పార్వతయ్య, శాలి భాష తదితరుల తో కలిసి గౌస్ దేశాయ్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ గవర్నమెంట్ బాయ్స్(ఉర్దూ )హై స్కూల్ అలాగే గవర్నమెంట్ మైనారిటీ కాలేజీ లో అక్కడి సమస్యలను తెలుసుకునేందుకు వారు పర్యటించారు బాలికల పాఠశాల నందు చెత్తాచెదారం ఉంది అని ఆ డస్ట్ మొత్తం తీసేయవలసిన అవసరం ఉందని వారు తెలియజేశారు. అదనపు గదుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని మూడు నుండి ఐదు గదులు అవసరం అక్కడ విద్యార్థులకు ఉందని తక్షణమే ప్రభుత్వం నిధులను కేటాయించి తరగతి గదులు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలలో మస్టాండ్ షూట్ తప్పనిసరిగా లైబ్రరీ సుఏర్పాటు చేయాలని అలాగే ఒక లైబ్రరీయన్ కూడా నియమించాలని వారుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గవర్నమెంట్ ఉర్దూ కాలేజ్ నందు గ్రౌండ్ లేదని దీంతో విద్యార్థులకు ఆటలాడుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని తక్షణమే గ్రౌండ్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు గవర్నమెంట్ బాయ్స్ ఉర్దూ పాఠశాల నందు 24 టీచర్లకు గాను 20 మంది మాత్రమే ఉన్నారని మిగతా నాలుగు పోస్టుల భర్తీ చేయాల్సిన అవసరం ఉందని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ కూడా లైబ్రరీ లైబ్రరీయాన్ లేరని తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలని మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి

- ఉచిత బస్సు అమలుతో నష్టపోయే ప్రతి ఆటో డ్రైవర్ కు రూ. 15 వేలు ఇవ్వాలి నష్టపోతున్న
- ఆటో డ్రైవర్లను దోపిడీ చేస్తున్న ఓలా, ఉబర్,రాపిడ్ ప్రైవేట్ యాప్ లను రద్దు చేయాలి




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కూటమి సర్కార్ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే ఆటో డ్రైవర్లు నష్టపోతారని, ఆటో డ్రైవర్ల అందరికీ నెలకు రూ. 15 వేలు ఇవ్వాలని సీఐటీయూ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ సాయి బాబా, ఆటో కార్మిక సంఘం(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్, న్యూ సిటీ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లను దోపిడీ చేస్తున్న ఓలా, ఉబర్,రాపిడ్ ప్రైవేట్ యాప్ లను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు బుధవారం ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్, సీఐటీయూ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో న్యూ సిటీ అధ్యక్షుడు ఎస్ హుస్సేన్ వలి అధ్యక్షతన ఆటో డ్రైవర్లతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అమలు కాలనీ వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి హామీల అమలుకు ఆపసోపాలు పడుతుందన్నారు. ఉచిత బస్సు పథకం అమలు మూలంగా పక్క రాష్ట్రాల్లో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిగణంలోకి తీసుకోవాలన్నారు. పక్క రాష్ట్రాల్లో ఉచిత బస్సుప్రయాణం వలన ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం అమలు అయ్యే లోపు ప్రతి ఆటో డ్రైవర్ కి వాహన మిత్ర పథకం కింద రూ. 15 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ న్యూ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ మాలిక్ బాషా, షంషీర్ బాషా, మల్లి, రైల్వే స్టేషన్ శీను, సురేష్, ట్రాలీ రంగన్న, రాజశేఖర్, మధు, మౌలాలి శివ కృష్ణ జయన్న, బుజ్జి, నాగేంద్ర,పెద్ద కరుణ, కె.రాజా రంగన్న అయ్యన్న నారాయణ రెడ్డి మధు,జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు, పిల్లలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మన గళం,కర్నూలు రూరల్ : అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, పిల్లలు, బాలింతలకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళలు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు..పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని, వారికి పోష్టికాహార కిట్లను పంపిణీ చేసి, వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే పిల్లలు, గర్భవతులకు అవసరమైన వైద్యసేవలు అందేలా పర్యవేక్షణ చేయాలన్నారు.. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న న్యూట్రీ గార్డెన్ ల్లో కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా పండించాలని, తాజాగా పండించిన కూరగాయలను, ఆకుకూరలను అంగన్వాడి కేంద్రాలలో వినియోగించుకోవాలన్నారు. అనంతరం వంట గదిలో పిల్లలకు వండిన ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయండి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరానికి నీటి సమస్య తలెత్తకుండా నీటి పారుదల సలహా మండలి సమావేశ తీర్మానం ప్రకారం హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీరు విడుదల అవుతున్న సమయంలోనే గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్ఎన్ఎస్ఎస్ డీఈని ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి ప్రవాహం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను సూచించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా హంద్రీ నీవా నీటితో 68 చెరువులను కూడా నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కాలువ వెంబడి ఉన్నటువంటి కృ ష్ణగిరి రిజర్వాయర్, పత్తికొండ రిజర్వాయర్ తదితర తూముల ద్వారా ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంచార్జి ఈ ఈ ప్రసాద్ రావు, డి ఈ ఈ కొండన్న, చెన్నయ్య, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడను విజయవంతం చేయాలి

మనగళం, కర్నూలు: రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 25 న విజయవాడలో ధర్నా చౌక్ జరగబోయే మహాధర్నా జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కర్నూల్ నగరంలో పీఓడబ్ల్యూ ఆఫీస్ నందు ఛలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిందని, విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయన్నారు. విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, ఆరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కే సోమశేఖర్ ,షాహిద్ జిల్లా నాయకులు నవీన్ కుమార్, మద్రి స్వామి, అనిల్ సురేంద్ర, వినోద్ దితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కల్పనకు ఉచిత శిక్షణ

మనగళం, కర్నూలు సిటీ : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి పి.దీప్తి బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, కర్నూలు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై 4.0) నిబంధనల మేరకు స్వల్పకాలిక (3 నెలలు) సాంకేతిక కోర్సు 01-08-2025వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ఉచితంగా రిటైల్ సేల్స్ అసోసియేట్ శిక్షణతో పాటు కంప్యూటర్ బేసిక్స్, ఎమ్ఎస్ ఆఫీస్ శిక్షణ ఇస్తున్నామన్నారు. పదవ తరగతి, అంతకుమించి విద్యార్హత కలిగిన 15 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపు ఆసక్తిగల యువతీయువకులు నేరుగా సీ క్యాంపు రైతు బజార్ పక్కన ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కేవలం 30 సీట్లు ఉన్నాయని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7386409455, 9908300136,8142410410, 9381519825 నంబర్లను సంప్రదించాలని సూచించారు

# 7వ వార్డు లో తొలి అడుగు కార్యక్రమం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర పరిధిలోని 37 వ వార్డు లో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వార్డు ఇన్చార్జ్ మామిడి ఉషా రాణి, క్లస్టర్ ఇన్చార్జ్ మామిడి నాగరాజ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాయకులు షేక్ షబ్బీర్ బాషా, లక్ష్మీ నారాయణ, ఖలీలుల్లా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై... పోలీసుల ఉక్కుపాదం

- జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న 'ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్
- స్కూలు, కళశాలల సమీపాన విక్రయిస్తున్న 1,441 షాపుల యజమానుల కేసులు
- రూ. 2.24 లక్షల జరిమానా విధింపు

మనగళం, కర్నూలు క్రైం: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు 'ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ముమ్మరం చేశారు. విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధాన్ని ఉల్లంఘించిన షాపుల యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిబంధనలు పాటించకుండా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నిర్వాహకులపై ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా కేంద్రం కర్నూలుతోపాటు ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని ఆయా పోలీసుస్టేషన్ ల పరిధిలలోని విద్యాసంస్థల పరిసరాలలో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 1,441 షాపుల యజమానులపై కేసులు నమోదు చేశారు. స్కూలు, కళశాలల సమీపాన పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న షాపుల యాజమాన్యాపై గత రెండువారాలలో రూ. 2, 24,300 జరిమానా విధించారు. స్కూలు, కళాశాలలు సమీపాన 100 గజాలలోపు సిగరెట్లు, కైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు షాపుల నిర్వాహకులను హెచ్చరించారు.





# ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేయకండి

- ఎప్పటికప్పుడు నకిలీ యాప్ లు రూపొందిస్తూన్న సైబర్ నేరగాళ్లు
- ఈ చలాన్ పేరుతో వస్తున్న నకిలీ ఏపీకే ఫైల్స్ తో జాగ్రత్త
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం: సైబర్ నేరగాళ్ల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఈ కేటుగాళ్లు ఎప్పటికప్పుడు నకిలీ యాప్ లు రూపొందిస్తూ ప్రజలు మోసగించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారని, ఈ చలాన్ పేరుతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న "ఆర్ టీఓ ట్రాఫిక్ చలాన్.ఏపీకే" ఏ మాత్రం నమ్మొద్దని ప్రజలకు ఎస్పీ సూచించారు. ఇదివరకు పీఎం కిసాన్ యోజన, ఎస్బీఐ క్రెడిట్ కార్డులు, రివార్డులు, కేవైసీ అప్డేట్ పేర్లతో సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు నూతన ఎత్తుగడకు పథకం వేసి ట్రాఫిక్ చలానా పేరుతో ప్రజల బ్యాంకు ఖాతాలలోని డబ్బులను లూటీ చేసేందుకు సిద్ధమయ్యారని గుర్తించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఫైల్స్ ను క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతారని, మీ ఖాతాల్లోని డబ్బులు దోపిడీకి గురువుతాయని హెచ్చరించారు. ఈ చలాన్ పేరున నేరం ఇలా : సైబర్ నేరగాళ్లు ముందుగా ఏపీకే ఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా ఏపీకే ఫైల్ ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే ...మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి. ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే : ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే అది మీ ఎస్ఎమ్ఎస్ లను యాక్సెస్ చేయగలదు( ఓటీపీలను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. ఇంకో విధంగా చెప్పాలంటే మీ ఫోన్ ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు. జాగ్రత్తలు పాటించండి: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. గుర్తు తెలియని, అనధికార లింక్లను క్లిక్ చేయొద్దన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తే వచ్చే మెసేజ్ లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేస్తారు. యాప్స్ ను ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. ఓటీపీ అలర్ట్స్ ను ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కరామే లక్ష్యం

- ఆగస్టు 9 నుంచి సీపీఐ 24 వ జిల్లా మహాసభలు
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య

మనగళం, కర్నూలు సిటీ: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ పోరాటలు కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 24వ కర్నూలు జిల్లా మహాసభలు ఆగస్టు 9,10,11 తేదీల్లో కర్నూల్ నగరంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీఆర్ భవన్ నందు సీపీఐ నగర కార్యవర్గ, ప్రజాసంఘాల నగర అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఆ పార్టీ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు జిల్లా ఎంతో చరిత్ర ఉందని, ఉమ్మడి జిల్లా నుండి ప్రధానమంత్రిని, రాష్ట్రపతిని, ముఖ్యమంత్రులను అందించినప్పటికీ ప్రయోజంన శూన్యమని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లాల పెండింగ్ ప్రాజెక్టులు జిల్లా అభివృద్ధి గురించి ఉపన్యాసాలు ఇస్తారని, అధికారం చేపట్టిన తర్వాత హామీలు మర్చిపోతున్నారని ఆయన విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు గారు తను అధికారంలోకి వస్తే జిల్లా లో పెండింగ్ లో ఉన్న వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ పూర్తి చేస్తానని హామీ ఇచ్చి తీరా అధికారం చేపట్టి 13 నెలలు పూర్తయిన జిల్లాకు వచ్చి ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్ప పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఏ మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. సీపీఐ 24 వ జిల్లా మహాసభలలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఆహ్వాన సంఘ అధ్యక్షుడు కె జగన్నాథం, నగర సహాయ కార్యదర్శిలు జి చంద్రశేఖర్, డీ శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాపీర్ బాషా, జిల్లా సహాయ కార్యదర్శి శరత్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాగరాజు, అన్వర్, కుమార్, నల్లన్న, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామచంద్రుడు, నగర కార్యదర్శి కుమారు తదితరులు పాల్గొన్నారు



# నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

- నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి
- సీ అండ్ డీ వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం
- తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి ఇవ్వాలి
- పశువులను రహదారులపైకి వదిలితే చర్యలు
- 24/7 సేవలు అందించేందుకు ప్రత్యేక బృందం
- అర్హులందరు ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తమ సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు నగర ప్రజలు సహకరించి, ఇకపై తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో, డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయొద్దని సూచించారు. సాలిడ్ వెస్టేజ్ మేనేజ్మెంట్‌ను సమర్థవంతంగా అమలు నిర్వహించగలిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రొత్సాహం లభిస్తుందన్నారు. తమ సిబ్బంది ఎంతలా కష్టపడుతున్నప్పటికి, ఆశించిన స్థాయిలో ప్రజల సహకారం లేకపోవడంతో కార్మికుల కష్టం వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

సీ అండ్ డీ వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం: భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. ఆగస్టు 1 నుండి ప్రత్యేక నెంబర్ పెట్టి, వాటి ద్వారా నగర పరిధిలో సీ అండ్ డీ వేస్టేజ్ సేకరించి, జొహరపురం డంపింగ్ యార్డ్ వద్దనున్న వేస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లకు తరలిస్తామని చెప్పారు. తద్వారా రీసైక్లింగ్ ప్రక్రియ చేపట్టి పునర్వినియోగానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ట్రాక్టర్‌కు రూ.500, టిప్పర్‌కు రూ.1000 చొప్పున రవాణా రుసుము మాత్రమే ప్రజలు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. పశువులను రహదారులపై వదిలితే చర్యలు: నగర రహదారులపై పశువులను ఇకపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. రహదారులపై సంచరించే పశువులను ఆధీనంలోకి తీసుకొని, మూడు రోజుల్లోపు వచ్చిన యజమానులకు జరిమానా విధించి పశువులను అప్పగిస్తామని పేర్కొన్నారు. మూడు రోజుల్లోపు పశువులను తీసుకెళ్లని పక్షంలో వాటిని గోశాలకు తరలిస్తామన్నారు. వీధి శునకాల బెడద నివారణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను రోజువారీ సామర్థ్య సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు 24/7 కార్పొరేషన్ సేవలు: నగర ప్రజలకు 24 గంటలపాటు సేవలు అందించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందం, ఒక టోల్ ఫ్రీను త్వరలో ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. వాటిని ద్వారా తాగునీటి సమస్య, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ఇతరత్రా సేవలను సులువుగా పొందవచ్చని సూచించారు. పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్: నగరాభివృద్ధికి పన్నులు పెంచకుండా ప్రభుత్వాలు ఎంతగానో సహకరిస్తున్నాయని, ఆర్థికంగా బలంగా ఉంటేనే మౌలిక సదుపాయాల కల్పన, నగరాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పన్నులను కూడా కొంతమంది చెల్లించకపోవడం సమంజసం కాదని కమిషనర్ అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయం పన్నులే అని, ఏటా రూ.100 కోట్ల ఆదాయం నగరపాలకకు రావాల్సి ఉంటుందన్నారు. అయితే కొంతమంది పన్నుల చెల్లింపునకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తుందని, వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, వారికి పన్నుదారులు సహకరించి సత్వరమే తమ ఆస్తి, కొళాయి, ట్రేడ్, వినోద పన్ను బకాయిలను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట: నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, వీధి దీపాలు, గుంతలు పూడ్చటం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. నగరంలో తొలుత 9 పార్కులను ఎంపిక చేశామని, వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులు ఇళ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి: నగరంలో ఇళ్ళులు లేని పేదలు గృహాల కోసం తమ స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. 2 సెంట్ల స్థలంతో పాటు నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని,



టిడ్కో నందు ఖాళీ గృహాలను సైతం కేటాయిస్తామని తెలిపారు. అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు: నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో వీధి వ్యాపారుల కోసం జోన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఇకపై వీధి వ్యాపారులు ఎక్కడబడితే అక్కడ వ్యాపారం చేసుకోకుండా, ఆమోదయోగ్యం ఉన్న ప్రదేశాల్లో వ్యాపారం చేసుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిందే: కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించాల్సినని, అందులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో స్థాయిలో ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు.

# ఆమదగుంట్ల మరియు గోరంట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి గ్రీన్ అంబాసిడర్స్ కి చేత్త సేకరణ చేసే విధాన కార్యక్రమం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో బుధవారం ఉదయం 9 గంటల నుండి ఆమదగుంట్ల గ్రామపంచాయతీ అదే విధంగా గోరంట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాలు కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు పర్యవేక్షణ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్స్ కి చేత్త సేకరణ చేసే విధానము అదేవిధంగా ఫీడ్బ్యాక్ పబ్లిక్ నుంచి వచ్చేటువంటి ఫీడ్బ్యాక్ ఏ విధంగా అవగాహన కల్పించాలని అంశం మీద గ్రీన్ అంబాసిడర్ స్ తెలియజేస్తూ ప్రజలతో మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం ప్రతి విలేజ్లో ప్రతి వీధిలో కచ్చితంగా చేయాలని ఆదేశించడం అయినది అదే విధంగా గోరంట్ల పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్ ను మరియు ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేసి స్కూల్లో మధ్యాహ్న భోజనం శుభ్రంగా చేయడానికి సూచనలు ఇస్తూ అంగన్వాడి సెంటర్ లో కూడా ఆ పిల్లలకు మేను ప్రకారంగా భోజనం పెట్టాలని అంగన్వాడీ టీచర్స్ కి అదేవిధంగా ప్రైమరీ స్కూల్ గోరంట్ల నందు కూడా వారికి కూడా ఈ సందర్భంగా సూచనలు ఇవ్వడం జరిగినది

# సంపాదకీయం

విశ్వనరుడు గుర్రం జాషువా

ఒక అంటరాని వాడు, పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువుతున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడై వుండి హిందూ నాటకాలు రాసి హిందూ మత ప్రచారానికి తోడ్పడు తున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైనాడు జాషువా. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత వివక్ష. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని, అవ హేళనల్ని, ఛీత్కారాలను ఎదుర్కొన్నాడు. చిన్నతనం నుంచే తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగ చిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం, లలిత కళల పట్ల ఆసక్తి పెంచు కొన్నాడు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరి కొందరు జాషువాను కులం పేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కులం తెలుసుకొని అవమానించినా, ఆవేదనకు లోనైనా, నిరుత్సాహ పడక, "కళకు కుల మతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు. "విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటాడు. పుట్టుకతో దళితుడైనా, పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవిచక్రవర్తై, తమ కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి జాషువా. ఆయన సమకాలీన కవిత్వ ఒరవడి యైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు. జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించాడు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ. మూఢాచారాలతో నిండిన నాటి సమాజంలో అవమానాలకు లోనైనాడు. అయినా జాషువా ఊరుకొనే వాడు కాదు, తిరగ బడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసు కున్నాడు. అయినా ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. తర్వాత రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పని చేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పని చేసాడు. చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం,రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. కళకు కులమతాలున్నాయా? అంటూ జాషువా ప్రశ్నిస్తూ "నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపు రేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీబీ యన్నవారే, మీదేకుల మన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివ చంద్ర! వచింప సిగ్గగన్!" అంటూ వెంకటిగిరి రాజా గారికి తన ఆవేదన చెప్పుకున్నాడు. "కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి పంజరాన గట్టు వడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను'. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. అగ్రవర్ణ దురహంకారాలను చవి చూసిన జాషువా సౌమ్య పదజాలం తోనే వాటిని ఎదిరించాడు. ఓ సందర్భంలో ఆయనే చెప్పినట్లు "నాకు గురువులు ఇద్దరు...పేదరికం, కులమత బేధం. ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది. "ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు. ఆయన

క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, కుమార సంభవం, రఘు వంశం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు వ్రాశాడు. వాటిలో ప్రముఖమైనవి...క్రీస్తుచరిత్ర , గబ్బిలం, పిరదౌసి, రుక్మిణీ కళ్యాణం, శ్మశాన వాటిక, వివేకానంద, జేబున్నీసా, నాగార్జున సాగరం, కాందిశీకుడు. 'నా కథ' పేరుతో ఆత్మకథను కూడా వ్రాసు కున్నారు. ఆయన మనో భావాన్ని దళిత యువకుడి ద్వారా చక్కగా చెప్పాడు."వాని నుద్ధరించు భగవంతుడే లేడు, మనుజెడెట్లు వాని గనికరించు, వాడు జేసికొన్న పాపకారణ మేమో యింత వరకు వాని కెరుకలేదు.""ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి యినుపగజ్జెల తల్లి జీవనము సేయు, గసరి బుసకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు". ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి పద్యాన్ని ఉదహరించ వచ్చు."సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అనే ఈ పద్యంలో కవిలోకానికి జాషువా సముచిత స్థానం కల్పించాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, జాషువా కాలికి గండ పెండేరం తొడిగి "ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అన్నాడు. అది తనకు లభించిన "అత్యున్నత పురస్కారం"గా జాషువా భావించాడు. 1964లో క్రీస్తు చరిత్రకు "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమితుడయ్యాడు. 1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది.విశ్వనాథ సత్యనారాయణ, జాషువా ఒక మధుర కవి అని, ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో శారదాదేవి అనుగ్రహం చేత లభించిందని అన్నాడు. "ఆయన వ్రాసిన శిశువు (పాపాయి) అనే ఖండికను ఘంటసాల అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంలో ఈ పాట రికార్డింగ్ జరిగే సమయంలో జాషువా, ఘంటసాల యింటికి వెళ్ళి, బయట అరుగు మీద కూర్చున్నారట. ఘంటసాల, బయటకు వచ్చి, "ఏమిటండీ! బయటనే కూర్చున్నారు" అని అడిగితే, "నేను అంటరాని కులమునకు చెందిన వాడను, మీరు బ్రాహ్మణులు, మీ అనుమతి లేకుండా లోపలి ఎలా రాగలను?" అన్నారట జాషువా. అందుకు, ఘంటసాల "నాకు అటువంటి పట్టింపులు లేవు, మీరు స్వేచ్ఛగా లోపలి రావచ్చు. పైగా మీరు సరస్వతీ పుత్రులు. మీరు అంటరాని వారైతే, సరస్వతీ దేవి కూడా అంటరానిదనే కదా అర్థం!" అని చెప్పియింటి లోకి సాదరంగా తీసుకొని వెళ్లి, తన సహృదయాన్ని చాటుకొన్న ధన్యజీవి ఘంటసాల. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. "వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం" అని జాషువా అన్నది అక్షర సత్యం. "రాజు మరణించె నొక తార రాలిపోయె, సుకవి మరణించె నొక తార గగనమెక్కె, రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు". " సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన గఱగిపోయె ! యిచ్చోటబీ నే భూము లేలు రాజన్యుని యధికార ముద్రిక లంతరించె! యిచ్చోటబీ నే లేఁత యిల్లాలి నల్లపూసల సౌరు, గంగలో గలిసిపోయె! యిచ్చోటబీ నెట్టి పేరెన్నికం గనుఁగొన్న చిత్ర లేఖకుని కుంచియ, నశించె! ఇది పిశాచులతో నిటాలేక్షణుండు గజ్జె గదలించి యాడు రంగస్థలంబుబీ ఇది మరణ దూత తీక్షణమౌ దృష్టు లొలయ నవనిఁ బాలించు భస్మ సింహాసనంబు". స్మశాన వాటిక లోని ప్రతి పద్యం మన గుండెలను పిండుతుంది. చివరికి జూలై 24, 1971న గుర్రం జాషువా లోకం వదిలి వెళ్ళారు. కాని ఆయన మరణవార్త బయటి ప్రపంచానికి చెప్పని ఇంటి వాతావరణం. అంతిమ యాత్ర అయిన వారు వెంట లేకుండా సాగింది. సమాజం ఆయనను చిన్న చూపు చూసింది, దూరంగా పెట్టిందని మధనపడిన జాషువా చివరి దశలో కుటుంబ సభ్యులు ఆయనను దూరం చేశారు.

# యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి

**- కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయండి**

**- బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి**

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కర్నూలు సిటీ : రైతులకు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. యూరియా అమ్మకాల్లో కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బుధవారం యూరియా పంపిణీ, స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్, తాగునీరు అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లుతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ పై ప్రతి షాప్ ను తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. యూరియా ఎంత స్టాక్ వచ్చింది, రికార్డు పరంగా రైతులకే చేరిందా లేక డైవర్షన్ ఏమైనా ఉందా అని ప్రతి షాపు వెరిఫై చేసి నివేదిక పంపాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే ఏ మాత్రం ఉపేక్షించొద్దని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని, కౌతాళం మండల వ్యవసాయ శాఖ అధికారులతో ఆయా ప్రాంతాల్లో యూరియా పంపిణీ గురించి ఆరా తీశారు. ప్రతి రైతు సేవా కేంద్రం లో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత జూలై 31 వ తేదీ నాటికి పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాగునీటికి సంబంధించి పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే వెంటనే అక్కడికి వెళ్ళి,పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, జిల్లా పరిషత్ సీఈఓ, డిపిఓ, ఎంపిడిఓ లను ఆదేశించారు.

# అక్రమ కేసులకు భయపడం



మనగళం, కర్నూలు సిటీ: కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతోందని, వీటి భయపడే ప్రసక్తే లేదని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి అన్నారు. ఎస్వీ కాంప్లెక్స్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నగర పరిధిలోని 13 నుంచి 25 వార్డులు వరకు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై రాష్ట్ర ప్రజలలో పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందన్నారు. చెప్పింది ఒకటి చేసింది మరొకటి అని, ప్రజలు మరోసారి టీడీపీని నమ్మి మోసపోయారన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఆరు హామీలు పూర్తి చేసినట్టు ముఖ్యమంత్రి చెబుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మరోసారి మోసం చేశారన్నారు. ఇదే విషయాలను వైసీపీ శ్రేణులు ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండలేదని, రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బాబు మోసాలను పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించాలని, వచ్చే స్థానిక, కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటుతుందన్నారు. కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు, అనుబంధ సంస్థ అధ్యక్షులు, వార్డు లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో వైభవంగా స్వర్ణరథోత్సవం



మనగళం శ్రీశైలం : ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ రోజు ( 23.07.2025) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం, నామసంకీర్తన (భజన) కూడా ఏర్పాటు చేయబడ్డాయి.. ఈనాటి స్వర్ణరథోత్సవంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.07.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.07.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# ఇరువురు విద్యార్థుల మధ్య ఘర్షణ.

- ఘర్షణలో విద్యార్థికి విరిగిన కాలు.
- బాధ్యతాయుతంగా వ్యవహరించని ఉపాధ్యాయులు.





మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఎనిమిదో తరగతి అభ్యసిస్తున్న ఇరువురు విద్యార్థులు పాఠశాల సమయంలో పాఠశాలలో గొడవపడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. వివరాలకు వెళ్తే ఒకే గ్రామానికి చెందిన కార్తీక్ , జక్కరయ్య ఇరువురు స్నేహితులు గత రెండు రోజుల క్రితం చిన్నపాటిగా మొదలైన గొడవ సోమవారం నాడు ఆ గొడవ తారా స్థాయికి చేరడంతో ఇరువురి విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పాఠశాల పని సమయంలో ఇరువురు ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో కార్తీక్ ఎడమకాలు విరగడం జరిగింది. ఈ వ్యవహారం అంతా పాఠశాల ఉపాధ్యాయులు గమనిస్తూ ఆహ్లాదం పొందు తున్నారు తప్పవారిని మందలించడం జరగలేదు అని కార్తీక్ తల్లి వాపోయింది. ఇంత జరిగాక కూడా ఉపాధ్యాయులు స్పందించకుండా విద్యార్థిని వైద్యశాలకు తరలించకుండా తల్లి దండ్రులకు ఫోన్ చేసి మెల్లగా చేతులు దులుపుకున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ రావు పాఠశాల వద్దకు చేరుకొని నిజ నిజాలు తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు.

# డోన్ పట్టణంలోని జరుగుతున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ



మన గళండోన్ స్థానిక నక్కి రామన్న భవనములో సిపిఐ నంద్యాల జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా2 వ మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు షణ్ము మూర్తి ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య కోశాధికారి రాధాకృష్ణ నారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మోటా రాముడు పాల్గొన్నారు ఈ సందర్భంగా .షణ్ము మూర్తి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నంద్యాల జిల్లా రెండో మహాసభలు డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నుండి ఈనెల 30వ తేదీన ఉదయం 11 గంటలకుమహా ప్రదర్శన జరుగుతుంది పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ నందు మహాసభల బహిరంగ సభ ఈనెల 30వ తేదీ అనగా బుధవారం రోజున జరుగుతుందని వారన్నారు జిల్లా 2 వ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.. రామకృష్ణ గారు రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ నాగేశ్వరరావు కార్యదర్శివర్గ సభ్యులు పి రామచంద్రయ్య కె జగదీష్ గార్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి హాజరవుతున్నారు ఈ మహాసభలకు మహాసభలకు పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు రైతులు కార్మికులు కర్షకులు పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా సమితి ప్రభాకర్ పులి శేఖర్ ప్రజా నాట్య మండలి నాయకులు కోయిలకొండ నాగరాజు చల్లా సురేషుసిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పుల్లయ్య రామ్మోహన్ చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రైతు సంఘం డోన్ మండల కార్యదర్శి సుధాకర్ %ూ×ుఖఙ% మండల కార్యదర్శి అధ్యక్షుడు అన్వర్ గౌడు %ూ×ూఖీ% మండల కార్యదర్శి మనోజ్ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు లక్ష్మీ దేవమ్మ %ూ×ఖీ% నాయకులు రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికడదాం:

# జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీమతి స్వప్న ప్రియదర్శిని.





మన గళం, డోన్ : అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు డోన్ రైల్వే స్టేషన్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ , జిల్లా బాలల సంరక్షణ విభాగం, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, మరియు స్వచ్ఛంద సంస్థల సంయుక్త సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని మానవ అక్రమ రవాణాలో మహిళలు మరియు పిల్లలు ఎలా అక్రమ రవాణాకు గురవుతున్నారు అని తెలుపుతూ ఇందులో ముఖ్యంగా వాణిజ్య లైంగిక దోపిడీ, పిల్లలను వ్యభిచారంలోకి నెట్టడం ఇతర లైంగిక కార్యకలాపాలకు లేదా అశ్లీలతకు గురి చేయడం లాంటివి ఉంటాయి. దోపిడీలో పని ఇప్పిస్తానని ప్రమాణ చేసి వారి స్వప్రయోజనాల కోసం విదేశాలకు బదిలీ చేయడం , శ్రమ లేదా బానిసత్వం , అవయవాల తొలగింపు, బాల్య వివాహం కోసం అక్రమ రవాణా , భిక్షాటన ఇవన్నీ అక్రమ రవాణా కింద వస్తాయని తెలిపారు. అక్రమ రవాణా దారులు తల్లిదండ్రుల తీవ్ర పేదరికం ఆసరాగా చేసుకొని వారి యొక్క పిల్లలను మాయమాటలతోటి శ్రమ లైంగిక అక్రమ రవాణాకు చేసే అవకాశం ఉంది ఇలా జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుల మీద ఉందని తెలిపారు. ముఖ్యంగా రైల్వే సిబ్బందికి సూచనలు ఇస్తూ ఎక్కడైనా అనుమానస్పదగా పిల్లలను అక్రమ రవాణా చేస్తున్నట్టు తెలిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ సిబ్బందికి చెప్పాలని తెలిపారు.ఆర్ పి ఎఫ్ సిఐ నాగభూషణం మాట్లాడుతూ రైల్వే స్టేషన్ పరిసరాలలో కానీ లేదా రైలులో కానీ పిల్లలను గాని పెద్దవాళ్ళను గాని అక్రమ రవాణా చేస్తున్నట్టు అనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని వెంటనే అన్ని శాఖల సమన్వయంతో సంరక్షించి వారిని తిరిగి వారి కుటుంబానికి చేర్చే విధంగా చూస్తామని తెలిపారు. సంరక్షణ అధికారి కే . శ్రీనివాస్ రైల్వే సిబ్బందితో మాట్లాడుతూ అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 24 గంటలు పనిచేస్తున్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ కి కాల్ చేసి చెప్పడం వల్ల అన్ని శాఖల సంయుక్త సహకారంతో వారినీ రక్షించవచ్చని అలాగే చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. డోన్ స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రేమానురాగాలతో ఉండాలని చాలామంది పిల్లలు కుటుంబ కలహాల వల్ల ఇంట్లో నుంచి పారిపోయి రైల్వే స్టేషన్ లో దొరుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ %జఙూ% శంషాద్ బేగంలిమాట్లాడుతూ ముఖ్యంగా ఆడ పిల్లలు తల్లిదండ్రులతో ప్రతి విషయం పంచుకోవాలని అలాగే అపరిచితుల మాటలు నమ్మవద్దని బాగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు . ఈ కార్యక్రమంలో సంస్థ రాజు , సంపత్, రైల్వే పోలీసులు, సంరక్షణ అధికారి దర్గయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ఉచిత యోగా శిక్షణ

మనగళం శ్రీశైలం : స్థానికులు మరియు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం ఈ రోజు (23.07.2025) చంద్రవతి కల్యాణమండపములో నిర్వహించబడింది. వారంలో రెండు రోజులపాటు అనగా ప్రతీ మంగళ, బుధవారాలలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ నెల 1వ తేదీ నుంచి ఈ ఉచిత యోగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడ్డాయి. మనరాష్ట్రంతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో యోగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం మరియు వారి బృందం, ఒంగోలువారు ఈ శిక్షణను ఇస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముందుగా యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు మాట్లాడుతూ మన సనాతన సంప్రదాయంలో అనాది నుంచి ఉనికిలో ఉన్న యోగ సంబంధి మూల విషయాలను సంగ్రహించి వాటిని సూత్రరూపములో పతంజలి మహర్షి రూపొందించారన్నారు. తరువాత ఆయన యోగా ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం అందరిచేత ధ్యానం చేయించారు. తరువాత అందరి చేత సూక్ష్మవ్యాయమాన్ని చేయించడం జరిగింది. ఆ తరువాత ఆనులోమా, విలోమా, బస్త్రిక ప్రాణాయామాలు చేయించారు. తరువాత పలు యోగాసనాలు చేయించారు. ఈనాటి శిక్షణా కార్యక్రమానికి మొత్తం 130 మందికి పైగా హాజరవ్వడం జరిగింది. ఆగమ పాఠశాల విద్యార్థులు, శివసేవకులు, స్థానికులు ఈ యోగాశిక్షణలో పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఎన్నో దేశాలలో యోగ అనుబంధ ఆరోగ్య విధానంగా వెలుగుతోందన్నారు. స్థానికులు మరియు యాత్రికులకు అవగాహన కలిగించేందుకే ప్రతీవారం యోగా శిక్షణను నిర్వహిస్తున్నామన్నారు. అందరు కూడా దేవస్థానం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యోగసాధన చేయాలన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 23.07.2025) శ్రీ వై. సీతారామరాజు భాగవతార్, కర్నూలు వారిచే 'భూకైలాస్' హరికథాగానం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ యం. వెంకటేష్, హార్మోనియం సహకారాన్ని వై. జగదీష్ అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




# బీజేవైయం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణకు సన్మానం


మనగళం, కర్నూలు సిటీ : బీజేవైయం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణను బుధవారం ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థి పరిషత్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది మోహన్ కృష్ణ నాయుడు ఆహ్వానం మేరకు వచ్చిన మిట్టా వంశీ కృష్ణతోపాటు బీజేవైయం కర్నూలు జిల్లా అధ్యక్షుడు కేశవ రాం చౌదరిని సన్మానించారు. తన కార్యాలయంలో వారికి మోహన్ కృష్ణ నాయుడు శాలువాలు కప్పి సత్కరించారు.



# గార్గేపురం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు హంద్రీనీవా కాల్వకు నీరు విడుదల చేసిన సందర్భంగా జల హారతి కార్యక్రమం

మన గళం కర్నూలు: కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం గార్గేపురం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు. హంద్రీనీవా కాల్వకు నీరు విడుదల చేసిన సందర్భంగా జల హారతి కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అలాగే నియోజవర్గ పరిశీలకుడు రామాలింగారెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే గౌరవనీయులు బొగ్గుల దస్తగిరి పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు, రేషన్, విద్యా, వైద్య, గృహ నిర్మాణం వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరాలు తెలియజేశారు, ప్రజల మౌలిక అవసరాలు, ఇబ్బందులు, అభివృద్ధి లోటుపాట్లను నేరుగా అడిగి తెలుసుకున్నారు ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమాన్ని అందించాలన్నదే మా సంకల్పం. ఈ లక్ష్యంతోనే గడపగడపకు వెళ్లి ప్రజల పక్షాన ఉండటమే నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజల నమ్మకానికి న్యాయం చేయాలంటే పాలన కింద నుండి మొదలవ్వాలి. ఇదే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యంఅని చెప్పారు అనంతరం జల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు గత ప్రభుత్వం రాయలసీమకు అందరిని యువ కాల్వకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే వేల కోట్లు ఖర్చుపెట్టి రాయలసీమను అభివృద్ధి పరచ విధంగా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని డి విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, బూత్ ఇంచార్జు మరియు సచివాలయం సిబ్బంది, అధికారులు ప్రజలు పాల్గొన్నారు





మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# శ్రీలీలకు మళ్ళీ చుక్కెదురు

మన గళం అవకాశాలకు లోటు లేదు కానీ మోస్ట్ డిమాండింగ్ హీరోయిన్ శ్రీలీలకు బ్లాక్ బస్టర్ మాత్రం అందని ద్రాక్షగా మారిపోయింది. గత నాలుగేళ్లలో ధమాకా, భగవంత్ కేసరి మినహాయించి మిగిలినవన్నీ బాక్సాఫీస్ దగ్గర నష్టాలు తెచ్చినవే. స్కంద, ఆదికేశవ, ఎక్స్ ట్రాడినరి మ్యాన్, రాబిన్ హుడ్ ఒకదాన్ని మించి మరొకటి డిజాస్టర్ కొట్టినవి. గుంటూరు కారం ఏదో మహేష్ ఇమేజ్ వల్ల కమర్షియల్ గా ఓకే అనిపించుకుంది కానీ కంటెంట్ పరంగా అభిమానులు దాన్ని బెస్ట్ మూవీగా పరిగణించరు. శ్రీలీలకు దాని వల్ల కలిగిన ప్రధాన ప్రయోజనం కుర్చీ మడతపెట్టి పాటలో అదిరిపోయే స్టెప్పులతో మాస్ కు దగ్గర కావడం.తాజాగా జూనియర్ కూడా ఈ లిస్టులో చేరిపోయినట్టే. మొదటి మూడు రోజులు కొంచెం హడావిడి చేసినా తర్వాత నెమ్మదించింది. తెలుగు వెర్షన్ కోసం హీరో కిరిటీ చాలా ప్రమోషన్లు చేసుకున్నాడు. రివ్యూలలో కుర్రాడికి మంచి మార్కులు పడ్డాయి. డాన్సుల గురించి సోషల్ మీడియాలో మాట్లాడుకున్నారు. కానీ నటన, కంటెంట్ సెలక్షన్ మాత్రం ఇంకా చాలా ఇంప్రూవ్ కావాలి. కన్నడలో జూనియర్ కొంచెం పర్వాలేదనిపించుకున్నా మొన్న రిలీజైన యువరాజ్ కుమార్ ఎక్కా దెబ్బకి బాగా డౌన్ అయిపోయింది. ఇక 24 నుంచి హరిహర వీరమల్లు వీరంగం ఉంటుంది కాబట్టి జూనియర్ సెలవు తీసుకోవడం తప్ప వేరే ఆప్షన్ లేదు. శ్రీలీలకు పాత్ర పరంగా ప్రాధాన్యం దక్కకపోవడం మరో లోటని చెప్పాలి. ముఖ్యంగా వైరల్ వయ్యారి పాటలో డాన్స్ సంగతి పక్కనపెడితే కిరిటీతో కెమిస్ట్రీ కాస్త ఎక్కువయ్యిందంటూ ట్విట్టర్ లో విసుర్లు కనిపించాయి. ఇప్పుడు శ్రీలీల నుంచి వస్తున్న తర్వాతి సినిమా మాస్ జాతర. రవితేజ హిట్ సెంటిమెంట్ మరోసారి వర్కౌట్ అవుతుందేమో చూడాలి.

# సూర్య కూడా ఇలా చేస్తే ఎలా?

మన గళం పర భాషా సినిమాలను తెలుగులోకి అనువాదం చేస్తూ ఒరిజినల్ టైటిళ్లను అలాగే పెట్టేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అసలు మనకు అర్థం కాని పదాలను అలాగే తెచ్చి తెలుగు వెర్షన్లకూ పెట్టేస్తుండడం విడ్డూరం. ఈ మధ్య మోహన్ లాల్ సినిమా 'తుడరుమ్'ను అదే పేరుతో తెలుగులోనూ రిలీజ్ చేశారు. ఇది మన ప్రేక్షకులకు ఆగ్రహం తెప్పించింది. సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వచ్చినా.. తెలుగులో ఆదరణ దక్కించుకోలేకపోయింది. అంతకుముందు రజినీకాంత్ సినిమాకు 'వేట్టయాన్' అని పెట్టి వదిలేశారు. అది పెద్ద మైనస్ అయింది. ఇలాంటి టైటిళ్లు పెట్టడం వల్ల నష్టమేంటో స్పష్టంగా అర్థమవుతున్నా మేకర్స్ మారట్లేదు. ఐతే తెలుగు వారికి ఎంతో ఇష్టుడు.. ఇక్కడి వాళ్ల మీద ఎంతో ప్రేమ, గౌరవ భావం చూపించే తమిళ స్టార్ సూర్య సైతం ఇదే బాటలో నడుస్తుండడమే ఆశ్చర్యం కలిగించే విషయం. గత ఏడాది 'కంగువ' అనే సినిమాతో పలకరించాడు సూర్య. ఆ పేరేంటో మన వాళ్లకు అంతుబట్టలేదు. సినిమాలో విషయం లేకపోవడం సంగతి అటుంచితే.. అలాంటి టైటిల్ పెట్టి తెలుగులో రిలీజ్ చేయడం కరెక్ట్ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సూర్య తన కొత్త చిత్రానికి 'కరుప్పు' అని పేరు పెట్టుకున్నాడు. ఆర్జే బాలాజి డైరెక్ట్ చేస్తున్న చిత్రమిది. తమిళంలో 'కరుప్పు' అంటే 'నలుపు' అని అర్థం. కానీ సినిమాలో హీరో పేరు కరుప్పుస్వామి అట. అందుకని దాన్ని షార్ట్ చేసి 'కరుప్పు' అనే పేరు ఖరారు చేశారు. కానీ ఇది హీరో పేరు అయినా సరే.. తెలుగులోనూ అదే టైటిల్ పెట్టి రిలీజ్ చేయడం అన్నది సరైన నిర్ణయమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ టైటిల్, పోస్టర్ చూడగానే తమిళ వాసనలు గుప్పుమన్నాయి.



# విడాకుల బాటలో హన్సిక?



మన గళం ఫిలిం సెలబ్రెటీల విడాకులు ఈ మధ్య మామూలు వార్తలైపోయాయి. పెళ్లయిన కొన్నేళ్లకే సెలబ్రెటీ జంటలు విడిపోతున్న విషయం తెలిసి ఫ్యాన్స్ ఫీలవుతున్నారు కానీ.. తర్వాత ఇది మామూలే కదా అని సర్దుకుపోతున్నారు. గత కొన్నేళ్లలో వివిధ ఇండస్ట్రీలకు చెందిన పదుల సంఖ్యలో జంటలు విడిపోయాయి. ఇప్పుడు ఒకప్పటి స్టార్ హీరోయిన్ హన్సిక విడాకుల గురించి వార్తలు మొదలయ్యాయి. ఆమె సోహైల్ కటూరియా అనే తన స్నేహితుడిని పెళ్లి చేసుకుని మూడేళ్లు కూడా కాలేదు. చాలా గ్రాండ్‌గా పెళ్లి చేసుకోవడమే కాదు.. ఆ తతంగాన్నంతా డాక్యుమెంటరీగా చిత్రీకరించి ఒక ఓటీటీ సంస్థకు ఇచ్చింది ఈ జంట. ఐతే రెండేళ్లకే వీళ్లిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని.. కొన్ని నెలలుగా హన్సిక భర్తకు దూరంగా.. తల్లితో కలిసి విడిగా ఉంటోందని మీడియాలో ప్రచారం జరుగుతోంది. సోహైల్‌ది ఉమ్మడి కుటుంబం అని.. అక్కడ హన్సిక ఇమడలేకపోయిందని.. అందుకే భర్తకు దూరంగా తల్లితో కలిసి ఉంటోందని వార్తలు వస్తున్నాయి. హన్సిక, సోహైల్ విడాకులు కూడా తీసుకోబోతున్నారని రూమర్లు వినిపిస్తున్నాయి. ఐతే మీడియా వాళ్లు ఈ విషయమై హన్సికను వివరణ కోరే ప్రయత్నం చేయగా.. ఆమె అందుబాటులోకి రాలేదు. కానీ సోహైల్ మాత్రం ఈ ప్రచారాన్ని ఖండించాడు. తమ మధ్య అంతా బాగుందని తెలిపాడు. కానీ హన్సిక ఈ విషయాన్ని ధ్రువీకరించకపోవడంతో విడాకుల వార్తలు నిజమే అనుకుంటున్నారు జనం. హన్సిక పెళ్లి విషయంలో ఒక ట్విస్ట్ ఉంది. ఆమె పెళ్లాడింది తన ఫ్రెండ్ భర్తను కావడం గమనార్హం. సోహైల్ మొదటి భార్య.. హన్సికకు క్లోజ్ ఫ్రెండ్. సోహైల్ ఏమో హన్సిక సోదరుడికి స్నేహితుడు. మరి తన తొలి వివాహంలో ఏం సమస్యలు వచ్చాయో ఏమో.. భార్య నుంచి విడిపోయి హన్సికతో ప్రేమలో పడ్డాడు. ఇద్దరూ అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు. కానీ మూడేళ్లు తిరక్కుండానే వీళ్లిద్దరూ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రచారం మొదలైంది. మరి ఇందులో ఎంత వరకు నిజముందో తెలియాలి

# ల్యాగ్ ఉండాల్సిందే అంటున్న దృశ్యం దర్శకుడు

మన గళం ఈ తరం ప్రేక్షకులకు ఓపిక చాలా తక్కువ. సినిమా రయ్యిన దూసుకెళ్లిపోవాలి. ఆరంభం నుంచే కథనం పరుగులు పెట్టాలి. ఏమాత్రం నెమ్మదించినా.. 'ల్యాగ్' అనేస్తారు. సినిమా నిడివి ఎక్కువ ఉన్నా.. 'ల్యాగ్' అనే కంప్లైంట్ వచ్చేస్తుంది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిపోయిన ఈ పదం విషయంలో మలయాళ స్టార్ డైరెక్టర్ జీతు జోసెఫ్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. సినిమాకు 'ల్యాగ్' అనేది చాలా అవసరమని ఆయన వ్యాఖ్యానించడం విశేషం.మలయాళంలో 'దృశ్యం', 'దృశ్యం-2', 'నేరు'.. ఇలా అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన దర్శకుడు జీతు. ప్రస్తుతం ఆయన మోహన్ లాల్‌తో 'దృశ్యం-3' చేస్తున్నారు. తన సినిమాలు అని కాకుండా మొత్తంగా మలయాళ సినిమల్లో ల్యాగ్ గురించి కంప్లైంట్ చేసే వాళ్లకు ఆయన ఒక ఇంటర్వ్యూలో సమాధానం ఇచ్చాడు. ఏ కథా ఆరంభం నుంచే పరుగులు పెట్టదని.. ముందు కథకు ఒక పునాది పడడం.. క్యారెక్టర్లు ఎస్టాబ్లిష్ కావడం ఎంతో అవసరమైన విషయాలు అని జీతు అభిప్రాయపడ్డాడు. ప్రేక్షకులను ఒక మూడ్‌లోకి తీసుకెళ్లాలంటే కొంత సమయం పడుతుందని.. అలాంటపుడు ల్యాగ్ అనే ఫీలింగ్ తప్పకుండా వస్తుందని.. సినిమాకు ఈ 'ల్యాగ్' చాలా అవసరమని జీతు అన్నాడు. తన కొత్త సినిమా 'దృశ్యం-3'లో కూడా ఈ ల్యాగ్ ఉంటుందని.. దీనికి ప్రిపేరై ఉండాలని జీతు చెప్పడం విశేషం. దృశ్యం, దృశ్యం-2 సినిమాల్లో కూడా ప్రథమార్ధంలో ఒక దశ వరకు కథ నెమ్మదిగా సాగుతున్నట్లు అనిపిస్తుంది. కానీ తర్వాత కథలోని మలుపులు బయటికి వచ్చాక కథనం పరుగులు పెడుతుంది. ముందు మామూలుగా తోచిన సన్నివేశాలు కూడా తర్వాత భలేగా అనిపిస్తాయి. అదంతా జీతు స్క్రీన్ ప్లేలోని మ్యాజిక్. ఈ నేపథ్యంలోనే 'ల్యాగ్' అనే మాట ఓవర్ రేటెడ్ అంటూ తనదైన శైలిలో విశ్లేషించాడు జీతు.







# ఇద్దరు స్టార్ల 25ఏళ్ల ప్రస్థానాన్ని సెలబ్రేట్ చేస్తూ..

మన గళం 'వార్ 2' మూవీకి సంబంధించి 25వ నెం బర్‌కి ఓ ప్రత్యేకత ఉంది. భారతీయ సినీ ఇండస్ట్రీలో ఇద్దరు గొప్ప స్టార్స్ అయిన హృ తిక్ రోషన్, ఎన్టీఆర్‌లను ఒకే సినిమాలో నటింపజేసే అపూర్వ అవకాశాన్ని నిర్మాత ఆదిత్య చోప్రా సాధించారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ రూపొందిస్తో న్న ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న 'వార్ 2'ను అయాన్ ముఖర్జీ దర్శక త్వం వహిస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఇద్దరూ ఈ సంవత్సరం తమ సినీ ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారన్నది ఒక అద్భుతమైన విషయం. ఇది యాదృచ్ఛికంగా జరిగినప్పటికీ ఈ ప్రత్యేక సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకోవటానికి యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సినిమా ఈ సినిమా ట్రైలర్‌ను జూలై 25న విడుదల చేస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీకి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ చేసి న గొప్ప సేవలను అభినందిస్తూ యశ్ రాజ్ ఫిలి మ్స్ వార్ 2 మూవీ ట్రైలర్ లాంచ్ ప్రకటన విడుదల చేసింది. 2025లో ఇం డియన్ సినీ ఇండస్ట్రీ కి చెందిన ఇద్దరు గొప్ప స్టార్స్, తమ సినీ ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారు. ఇదొక లైఫ్ టైమ్ మూమెంట్స్. ఈ అరుదైన క్షణాలను గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడానికి జూ లై 25న వార్2 ట్రైలర్ విడుదల చేస్తున్నట్లు యశ్‌రాజ్ ఫిలిమ్స్ తెలియజేస్తోంది. ఇద్దరు స్టార్స్ మ ధ్య జరిగే అద్భుత పోరాటం! జూలై 2ని మీ క్యాలెండర్‌లో ప్రత్యేకంగా మార్క్ చేసుకోండి" అని సంస్థ పేర్కొంది. వార్ 2 సినిమా హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఆగస్ట్ 14న ప్రపంచ వ్యాప్తంగా బారీగా విడుదలవుతుంది. ఇందులో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది.

## రైల్వే కూలీల సమస్యలు పరిష్కరించండి

**- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి వినతి**



(మనగళం, నెట్ వర్క్) : దేశవ్యాప్తంగా రైల్వేపై ఆధారపడిన కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి నేషనల్ పోర్టర్ ఫ్రంట్ నాయకులు వినతి పత్రం అందజేశారు. రైల్వే ప్రైవేటీకరణ, ఆధునీకరణతో పోర్టర్ల ఆదాయ మార్గాలు తగ్గిపోయాయని నాయకులు ఎంపీకి వివరించారు. కూలీలు సురక్షిత జీవనాధారాలు కోల్పోతున్నారని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మానవతా దృష్టితో కూలీల సమస్యలను మాన్సూన్ పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించాలని ఫ్రంట్ నాయకులు కోరగా సానుకూలంగా స్పందిచిన ఎంపీ... రైల్వే కూలీలకు న్యాయం చేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రీక్వార్టర్స్‌లో ప్రణయ్




మన గళం, చైనా ఓపెన్ తొలి రౌండ్‌లో హెచ్ఎస ప్రణయ్ అదరగొట్టాడు. మంగళవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో తను ఏకంగా ఐదు మ్యాచ్ పాయింట్లను కాచుకుని కోకి వటనబే (జపాన్)పై 8-21, 21-16, 23-21 తేడాతో గెలిచాడు. తొలి గేమ్‌లో ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయిన ప్రణయ్.. రెండో గేమ్‌లో మాత్రం జోరు చూపి నిలిచాడు. ఇక నిర్ణాయక గేమ్‌లో 2-11తో వెనుకబడినా పుంజుకుని వరుసగా ఐదు పాయింట్లు సాధించాడు. అలాగే 15-20తో ఓటమి ఖాయమనిపించినా.. ప్రత్యర్థి ఐదు మ్యాచ్ పాయింట్లను వమ్ము చేసి 21-20తో లీడ్‌లోకి వచ్చి పట్టు కోల్పోలేదు. మరోవైపు లక్ష్యసేన్ 21-14, 22-24, 11-21 తేడాతో లి షి ఫెంగ్ (చైనా) చేతిలో తొలి రౌండ్‌లోనే ఓడాడు. మహిళల సింగిల్స్‌లో అనుపమ ఉపాధ్యాయ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో సూర్య-ప్రముతేష్, రోహన్ కపూర్-రుత్విక జోడీలకు ఓటమి ఎదురైంది.

## తొలి గేమ్‌లో హంపి దివ్యకు డ్రా

మన గళం, మహిళల చెస్ వరల్డ్‌కప్ సెమీస్‌లో భారత జీఎం కోనేరు హంపి, ఐఎం దివ్య దేశ్‌ముఖ్ తమ తొలి గేమ్‌లను డ్రాగా ముగించారు. చైనా గ్రాండ్ మాస్టర్ లి టింగ్జీతో మంగళవారం జరిగిన సెమీస్ మొదటి క్లాసిక్ గేమ్‌లో నల్లపావులతో ఆడిన హంపి సులువుగా గేమ్‌ను డ్రా చేసుకుంది. ఓపెనింగ్‌లోనే ప్రత్యర్థికి కోనేరు ఝలక్ ఇచ్చింది. దీంతో ఏం చేయాలో అర్థం కాని టింగ్జీ తన బలగాలను సరిగా నడిపించలేక పోయింది. మిడిల్ గేమ్‌లో ఇద్దరూ క్వీన్‌లను కోల్పోయినా.. హంపి ఎక్కడా ఒత్తిడికి గురికాలేదు. మరో సెమీసలో చైనా జీఎం టోన్ జోంగ్‌యితో దివ్య పాయింట్ పంచుకొంది. బుధవారం కీలక రెండో క్లాసిక్ గేమ్ జరగనుంది.



## హర్మన్ శతకం... భారత్ 318/5

మన గళం, హర్మన్‌ప్రీత్ కౌర్ (84 బంతుల్లో 14 ఫోర్లతో 102) సెంచరీతోపాటు మిగతా బ్యాటర్లు రాణించడంతో భారత మహిళల జట్టు భారీ స్కోరు చేసింది. ఇంగ్లండ్‌తో మంగళవారం జరిగిన సిరీస్ నిర్ణాయక ఆఖరి, మూడో వన్డేలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎం చుకొన్న భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 318 పరుగుల భారీ స్కోరు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ (50), స్మృతీ మంధాన (45), హర్లీన్ డియోల్ (45) చక్కని సహకారం అందించారు. ఎకెల్ స్టోన్, లారెన్ ఫైలర్ చెరో వికెట్ పడగొట్టారు. ఛేదనలో ఇంగ్లండ్ కడపటి వార్తలందే సమయానికి 35 ఓవర్లలో 195/4 స్కోరు చేసింది. కెప్టెన్ నాట్ సివర్ బ్రంట్ (98) త్రుటిలో సెంచరీ చేజార్చుకొంది. ఓపెనర్లు అమీ జోన్స్ (4), బ్యూమాంట్ (2)ను క్రాంతి పెవిలియన్ చేర్చగా.. అర్ధ శతకం సాధించిన ఎమ్మా ల్యాంబ్ (68)ను శ్రీచరణి బౌల్డ్ చేసింది.




## జాతీయ క్రీడా బిల్లు పరిధిలోకి బీసీసీఐ

మన గళం, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తోంది. ప్రభుత్వం నుంచి బీసీసీఐ ఎటువంటి నిధులూ తీసుకోదు.. క్రీడా శాఖ కూడా బో ర్డు కార్యకలాపాల్లో... ఎక్కడా జోక్యం చేసుకొన్న సందర్భాలు లేవు. అయితే, బుధవారం కొత్త జాతీయ కీడా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పాస్ అయితే బీసీసీఐకి కూడా కొత్త క్రీడా చట్టం వర్తిస్తుందని క్రీడా మం త్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ నిధులపై బీసీసీఐ ఆధారపడకపోయినా.. జాతీయ క్రీడా బోర్డు నుంచి తప్పనిసరిగా గుర్తింపు పొందాల్సి ఉంటుందని తెలిపాయి. అయితే, మిగతా జాతీయ క్రీడా సంఘాల తరహాలోనే బీసీసీఐ స్వతంత్రంగా వ్యవహరించవచ్చు. కానీ, ఏదైనా వివాదాలు తలెత్తితే మాత్రం ప్రతిపాదిత జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోనే వాటిని పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. కాగా, ప్రస్తుత బోర్డు అధ్యక్షుడు రోజర్ బిన్నీకి నూతన స్పోర్ట్స్ బిల్లు వరంగా మారే అవకాశం ఉంది. బోర్డు రాజ్యాంగం ప్రకారం 70 ఏళ్లకు మించిన వారు ఏ పదవిలోనూ కొనసాగకూడదు. అయితే, గత



శనివారంతో బిన్నీకి 70 నిండా యి. కానీ, బిల్లు ముసాయిదాలో ఈ వయో నిబంధనను 70 నుంచి 75 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదన ఉంది.

## టాస్ గెలిచిన భారత్.. వన్డే సిరీస్ కూడా పట్టేస్తారా..?



మన గళం, ఇంగ్లండ్ పర్యటనలో తొలిసారి టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌పైనా కన్నేసింది. రెండో మ్యాచ్‌లో గెలుపొందిన ఆతిథ్య జట్టు కూడా సిరీస్ చేజాకుండా చూసుకోవాలనే కసితో ఉంది. ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య నిర్ణయాత్మక మూడో వన్డేలో తలపడుతున్నాయి. టాస్ గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటింగ్ తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ అరుంధతి రెడ్డిని పక్కన పెట్టేసి.. క్రాంతి గౌడ్‌కు చోటు కల్పించారు. భారత తుది జట్టు : స్మృతి మంధాన, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రానా, శ్రీ చరణి, క్రాంతి గౌడ్.

ఇంగ్లండ్ తుది జట్టు : టమ్మీ బ్యూమంట్, అమీ జోన్స్(వికెట్ కీపర్), ఎమ్మా లాంబ్, నాట్ సీవర్ బ్రంట్(కెప్టెన్), సోఫియా డంక్లే, అలిసే డేవిడ్‌సన్ రిచర్డ్స్, చార్లొట్టె డీన్, సోఫీ ఎకిల్‌స్టోన్, లిన్సే స్మిత్, లారెన్ ఫిలర్, లారెన్ బెల్.

మూడు వన్డేల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ చెరొక మ్యాచ్ గెలవడంతో.. ప్రస్తుతం 1-1తో ఉన్నాయి. తొలి వన్డేలో దీప్తి శర్మ (62 నాటౌట్) అర్ధ శతకంతో విరుచుకుపడగా జెమీమా ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయంలో కీలక పాత్ర పోషించింది. లార్డ్స్‌లో వర్షం అంతరాయం కారణంగా 29 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు విఫలమయ్యారు. ఓపెనర్ స్మృతి మంధాన(42), దీప్తి శర్మ(30)లు రాణించడంతో 148 రన్స్ చేసింది హర్మన్‌ప్రీత్ సేన. స్వల్ప లక్ష్యాన్ని ఇంగ్లండ్ ధాటిగా ఆరంభించింది. అయితే.. మరోసారి వర్షం అంతరాయం కలిగించగా.. ఆతిథ్య జట్టు లక్ష్యాన్ని కుదించారు. సో%ా% ఇంగ్లండ్ గెలుపొంది సిరీస్ సమం చేసింది.

## నాలుగో టెస్టుకు ఆకాశ్ దూరం..

మన గళం, సిరాజ్‌తో కొత్త బంతిని పంచుకునేది ఎవరు..? అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో కీలక మ్యాచ్‌కు ముందే భారత జట్టుకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఒక్కొక్కరుగా గాయాల బారిన పడుతున్నారు. అనుకున్నట్టుగానే సిరీస్ విజేతను నిర్ణయించే ఓల్ట్ ట్రఫోర్డ్ టెస్టుకు పేసర్ ఆకాశ్ దీప్ దూరమయ్యాడు. గజ్జల్లో గాయంతో ఇబ్బంది పడుతున్న ఆకాశ్ నాలుగో టెస్టుకు అందుబాటులో ఉండడని మేనేజ్‌మెంట్ తెలిపింది. దాంతో సిరాజ్ తో కలిసి కొత్త బంతిని పంచుకునేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించాలనుకున్న భారత జట్టు లార్డ్స్‌లో అనూహ్య ఓటమితో సిరీస్‌లో వెనకబడింది. ఈ మ్యాచ్ పోయినా ఓల్ట్ ట్రఫోర్డ్‌లో పంజా విసిరి సిరీస్ సమం చేయాలనుకున్న గిల్ సేనకు జట్టు కూర్పు సమస్య తలెత్తింది. ఎవరిని ఆడించాలి? పేస్ దళంలో ఎవరికి చోటివ్వాలి? అనేది సవాల్‌గా మారింది.

బర్మింగ్‌హమ్‌లో సంచలన స్పెల్(9 వికెట్ల)తో ఇంగ్లండ్ నడ్డివిరిచిన ఆకాశ్ గాయంతో ఆ మ్యాచ్‌లో బౌలింగ్ చేయలేదు. అతడి స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్‌ను ఆడిద్దామనుకుంటే అతడూ నెట్స్‌లో గాయపడ్డాడు.

స్క్వాడ్‌లోని ఇతరులపై ఆధారపడాలుకుంటే ఆ అవకాశం కూడా లేకపోయింది. పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి సైతం మోకాలి గాయంతో స్వదేశం రానున్నాడు. ఈ నేపథ్యంలో ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రాను తప్పక ఆడించాల్సిన పరిస్థితి. ఆకాశ్ అందుబాటులో లేకపోవడంతో సిరాజ్, బుమ్రాతో పాటు మూడో పేసర్‌గా ప్రసిధ్‌ను తీసుకోవాల్సి రావచ్చు. తొలి మ్యాచుల్లో విఫలమైన శార్దూల్ ఠాకూర్ కూడా నితీశ్ బదులు తుది జట్టులో ఉండే వీలుంది. లార్డ్స్‌లో విజయంతో జోరు మీదున్న ప్రత్యర్థిని నిలువరించాలంటే సమిష్టిగా రాణించాల్సిందే. ఎందుకంటే ఓల్డ్ ట్రఫోర్డ్‌లో గత తొమ్మిది మ్యాచుల్లో




ఒక్క విజయాన్ని రుచిచూడలేదు. టీమిండియా.. నాలుగింట ఇంగ్లండ్ గెలుపొందగా.. మరో ఐదు మ్యాచులు డ్రాగా ముగిశాయి. అయితే.. బర్మింగ్‌హమ్‌లో విక్టరీతో నవ చరిత్ర లిఖించిన గిల్ బృందం.. మరోసారి చెలరేగితే స్టోక్స్ టీమ్‌కు కష్టాలు తప్పవు. ఇరుజట్ల మధ్య బుధవారం (జూలై 23న) నాలుగో టెస్టు మొదలవ్వనుంది.

## హాకీ ప్లేయర్‌పై సామూహిక అత్యాచారం.. నలుగురు కోచ్‌లు అరెస్ట్

మన గళం, ఒడిశా రాష్ట్రంలోని సుందర్‌గఢ్ జిల్లాలో 15 ఏళ్ల హాకీ క్రీడాకారిణి పై ఆమెకు శిక్షణ ఇస్తున్న కోచ్‌లే సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో నలుగురు హాకీ కోచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. రూర్కెలా లోని సాయ్ సెంటర్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు గడిచిన రెండేళ్లుగా సాయ్ కేంద్రంలో హాకీ శిక్షణ పొందుతోంది. ఈ క్రమంలో జూలై 3న సాయంత్రం స్థానిక స్టేడియంలో కోచింగ్ సెషన్ ముగిసిన తర్వాత నలుగురు కోచ్‌లు ఆ క్రీడాకారిణిని ఒక లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ వారు తనపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.

జూలై 21 రాత్రి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చర్యలు చేపట్టారని, నలుగురు శిక్షకులను అదుపులోకి తీసుకున్నారని భువనేశ్వర్ డీసీపీ ప్రతీక్ సింగ్ తెలిపారు. నలుగురు కోచ్‌లపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో బాధితురాలి



వాంగ్మూలం నమోదు చేశారు. కాగా ఈ ఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

## వాషింగ్టన్ సుందర్ భవిష్యత్ అత్యుత్తమ ఆల్‌రౌండర్.. ప్రశంసలు కురిపించిన రవిశాస్త్రి..!

మన గళం, టీమిండియా యువ ఆల్‌రౌండర్ వాష్టింగన్ సుందర్‌ను మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ప్రశంసించాడు. భవిష్యత్‌లో సుందర్ భారత జట్టు అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా మారుతాడని ఆశాభవం వ్యక్తం చేశారు. పరిస్థితులను బట్టి బౌలింగ్ చేయడంతో పాటు సహజంగానే బ్యాటింగ్ చేయగల ప్రతిభ ఉన్న ఆటగాడని తెలిపాడు. ఓర్పు, సాంకేతిక నైపుణ్యం అద్భుతమని.. దాంతో సుదీర్ఘ ఫార్మాట్‌లో విజయం సాధించగలడంటూ ప్రశంసలు కురిపించారు రవిశాస్త్రి. 2021లో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియతో జరిగిన టెస్టులతో అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌కు అప్పటి నుంచి ఈ ఫార్మాట్‌లో పెద్దగా అవకాశాలు రాలేదు. ఇప్పటి వరకు 11 టెస్టులు ఆడి 545 పరుగులు చేయడంతో పాటు 30 వికెట్లు పడగొట్టాడు. సుందర్ రెడ్‌బాల్ మ్యాచులు మరిన్ని ఆడాల్సిందని.. ముఖ్యంగా భారత్‌లోని టర్నింగ్ పిచ్‌లపై ఆడించాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310